
# ముద్దాయి

దొరవేటి



‘అరేయ్! మీ తెలుగుదేశం ఏం పీకి మల్లేస్తున్నదిరా?’ కాంగ్రెస్‌ను విమర్శించడాన్ని భరించలేని కిష్టయ్య అరిచాడు కోపంగా.

‘ఔనురా! మీ కాంగ్రెస్ ఉండబట్టే దేశం కలకల కలల లాడిపోతున్నది. నేష నల్‌ల గవర్నమెంట్‌ను తుమ్మితే ఊడిపొయ్యే ముక్కును జేసి ఆడిస్తున్నది.’ ఆంజనేయులు వ్యంగ్యం ఉక్రోషంతో బయటపడింది.

‘అది లేకుంటే దేశానికి ఆమాత్రం బతుకు లేదు. గది జూసుకో ముందు.’ పట్నంలో డిగ్రీ చదువుతున్న కిష్టయ్య తన పరిజ్ఞానాన్ని ఊళ్ళో వాళ్ళంతా గ్రహించాలనే ఆరాటం.

‘అది ఉన్నా ఒకటే, లేకున్నా ఒకటే. ఎన్నడో గాంధీ, నెహ్రూలున్న కాలంలో కాంగ్రెస్ నిజంగా గొప్పదే. ఇప్పుడన్నీ కుక్కమూతి పిందెలను హర్ ఏక్ బచ్చాగానికి దెలుసు.’ స్వర్గీయ ఎన్.టి.ఆర్. మాటల్ని గుర్తు చేసుకుంటూ తన ప్రతిభా వ్యుత్పత్తుల్ని చాటుకునే ప్రయత్నంలో ఆంజనేయులు. ఇంటర్‌తో చదువాపేసి, ఇంటిపట్టునే ఉంటూ రాజకీయాల్లోకి వస్తున్న వర్ధమాన నాయకుడు.

‘సాల్ సాల్లే ఊకోవయ్యా! మామను జంపి...’ కిష్టయ్య ఇంకా ఏదో అనబోతున్నంతలో దూరాన్నుండి ఇదంతా గమనిస్తున్న నారాయణ అక్కడి కొచ్చేశాడు.

‘మొల్లోడు (మౌల్వీ) ‘అజా’ ఇస్తే కుక్కలు మొరిగినట్లు మీ లొల్లేందిరా?’ అంటూ కలుగజేసుకున్నాడు.

యువకుల వాగ్యుద్ధాన్ని ఎంతో ఆసక్తిగా వింటున్న పల్లె జనం నారాయణ రాకతో కథ క్లైమాక్సు కొచ్చేసిందన్నట్లు ఫీలయ్యారు.

‘అగో! గదెట్ల బావా?’ నారాయణ మాట్లాడే ప్రతి మాట వెనుక ఒక అర్థం ఉంటుందని తెలిసిన మొగులయ్య ఆసక్తిగా అడిగాడు.

‘అరే మొగిలీ! నీవెప్పుడన్నా తెల్లవారు జామున లేసినావురా?’ సూటిగా అడిగాడు నారాయణ.

నాలిక్కరుచుకొని దిక్కులు చూశాడు మొగులయ్య.

‘తెల్లారుజామున ఐదు గంటలకు మొల్లోడు అజాయిస్తుంటడు. గప్పుడు మన సందుల కుక్కలన్ని మొరుగుతుంటయ్. ‘గిది గట్లనే. గాడ డిల్లీల ఎవ్వడో పర్‌తాని (ప్రధాని) మారితే గీడ గల్లీల ఈ కొడుకులు కొట్లాడవట్టిరి.’ నారాయణ.




ఓ పోలీస్ ఆఫీసర్ టైలర్‌కి తన డ్రెస్ కుట్టడానికి ఇచ్చాడు. కుట్టాక తొడుక్కుని చూసుకుని "ఇదేమిటి? ఫ్యాంట్‌కి, షర్ట్‌కి జేబులు పెట్టలేదేం?" అని అడిగాడు.
"అవి అవసరమా సాబ్. నేనింతవరకు జేబులలోనుంచి డబ్బులు తీసి ఖర్చుచేసే పోలీసులని చూడలేదు కాబట్టి..." అంటూ బదులిచ్చాడు టైలర్.

పి.సురేష్‌కుమార్, హైదరాబాద్

అందరూ నవ్వ్వారు ఘొల్లున.

కిష్టయ్యా, ఆంజనేయులు చిన్నబుచ్చుకున్నారు.

'అదిగాదు బిడ్డా! ఎవ్వడు పర్తానైతే మన కేమొస్తది చెప్పు? దేవెగౌడ అయి ఆలిమట్టి వెట్టిండు. ఇప్పుడు కొత్తగ అయినోడు బంగారం బెడ్తడా?'

నారాయణ రాజకీయ పరిజ్ఞానానికి అవాక్కయ్యాడు కిష్టయ్య. అక్కడ నిలబడటమే ఇబ్బందికరమైంది ఆంజనేయులుకు.

'అరె! జిన జిన చినుకులు రాల్తున్నయ్. యాభై ఏండ్ల వొయసుల మీ నాయన వానల వటుకొని గుడిసె గప్పుకున్నీకె కిందమీద పడ్తున్నడు. పొయి ఒగ చెయ్యేస్తె ఆయన కెంత యదార్థమైతదిరా?'

'వాడు పొడువా? వీడు పొడువా? అంటాని ఒగనిమీది కొగడు రెట్టలెక్కిస్తే కడుపులకొస్తాదిర్రా?' ముందు సూటిగా ఆంజనేయులు మీదికి విసిరాడు బాణం. కీలెరిగి వాతపెట్టడం నారాయణకు వెన్నతో పెట్టిన విద్య.

అంతసేపూ ఏదో నాటకం చూస్తున్న థ్రిల్లింగ్‌లో ఉన్న జనం నారాయణ మాటల్తో ఈ లోకం లోకొచ్చారు. బండ పైకెత్తగానే తమ రంధ్రాల్లోకి దూరిపోయే వానపాముల్లాగా క్షణాల్లో తమ తమ పనుల్లో చేరేందుకు సాగిపోయారు.

'తల్లిని దండ్రిని లక్ష్యపెట్టని కొడుకులు దేశానికేమి మేలు జేస్తరురా?' అన్నాడు మళ్ళీ నారాయణ. ఆ మాటతో అచేతనంగా ఉన్న కిష్టయ్యలో చైతన్యం వచ్చింది. తల వంచుకొని పొలంవైపు బయలుదేరాడు నెమ్మదిగా.

ఊళ్ళో సమస్య ఎక్కడుంటే అక్కడ ప్రత్యక్షమౌతాడు ముప్పైఐదేళ్ళ నారాయణ. సమస్యలకతను సమవర్తి మరి.

★ ★ ★

'కడుపుల ఎలుకలెల్లాడ్తున్నయ్ రాజమ్మా! బుక్కెడంత బువ్వుంటె వెడ్తవా చెల్లెమ్మా!'

అడ్డగోడ నానుకొని కూర్చున్న రాజమ్మ, ఇసురాయి (తిరగలి) మీద రుమాలు వేసుకొని కూర్చున్న వీరయ్య నారాయణ మాటల్తో ఒకేసారి ఉలిక్కిపడ్డారు.

గంభీరమైన వాతావరణంలో ఒకింత అలజడి.

'కూకో అన్నా! సేస్త!' ముందుగా తేరుకున్నది రాజమ్మ. మొహమాటం మాటల్ని పెల్లగిస్తుంటే, ఏదో అనాలి కాబట్టి అన్నట్లున్నది.

నారాయణ రాక గొప్ప రిలాక్సిచ్చినట్లు నవ్వు రుద్దుకున్నాడు వీరయ్య.

'ఏమోయ్ బామ్మర్ది! బారెడు పొద్దెక్కింది. ఇంక పొయ్యిల పిల్ల లేవలేదా? మా చెల్లెలి ప్రాణం బాగలేనట్లున్నది. మరి నీవన్న వంట జెయ్యగూడదా?' వీరయ్యను మందలించాడు.

'ప్రాణం బాగ లేని కాలాన మస్తుజేశినం. ఉన్నయ్ లేనియ్ మనుసుల నింపుకోని కావాలంటాని గూకుంటే ఎవ్వడేమి జేస్తడు?' తన మనసులోని బాధను వెళ్ళగక్కే అవకాశాన్ని వృథా కానియ్యలేదు వీరయ్య.

'లేందెవ్వరే మనరు! ఇంగులము (నిప్పు) లేందే పొగొస్తదా?' రాజమ్మ మనసు పొరల్లోని అలజడి మాటల్లో ధ్వనించింది.

మింగేలా చూశాడు వీరయ్య.

ఏవగింపుగా మొహం తిప్పుకున్నది రాజమ్మ.

'ఏమైంది చెల్లెమ్మా!' అనునయంగా అన్నాడు నారాయణ. నారాయణకు ఊరంతా బంధువులే —కాదు ఆత్మబంధువులే. సాయం చేసేవానికి విమర్శించే హక్కు లాంటిది అతని బంధం. ఎంతో లోతులో దాగున్న రహస్యమైనా అతని ముందు పెదవి విప్పుతుంది. ఎంత బిరుసైన మేరువు తలైనా అతని ముందు వంగుతుంది.

'ఏమైందో! ఆయన్నే అడుగు.' అలా అంటుంటే దుఃఖం రాజమ్మ గొంతుకు అడ్డొచ్చింది.

'ఏమన్నవ్‌రా? అవులగా!' రాజమ్మను సముద్ధిస్తూ, వీరయ్యను మందలించాడు ఏకకాలంలో.

'ఏమైంది? ఏమిగాలేదు.' మొహం కందగడ్డైంది. మౌనం సమాధానమైంది—వీరయ్య.

'నాకు తెలిసింది తియ్. చాయ ఒటిల్ కాడ అనుకుంటుంటే యిన్న (విన్నా)' సమస్యను సాధ్యమైనంత తొందరగా తేల్చేసే ప్రయత్నానికి దిగాడు నారాయణ.

మౌనం కదలని మబ్బు తెరలా వేళాడింది కొద్దిసేపు.

'మరి తప్పు గదావోయ్ గట్ల జేసుడు.' ఆలోచించుకునే అవకాశం అయిపోయిందన్నట్లు —నారాయణ.

'ఏంది తప్పు?' బుకాయించే వ్యర్థ ప్రయత్నం —వీరయ్య

'కల్లు దుకాణంకాడ ఈడిగి రాములమ్మ చెయ్యి పట్టుకోలేనీవు?' సూటిగా వీరయ్య కళ్ళలోకి చూశాడు నారాయణ.

'లేదు' గబుక్కున మొహం తిప్పుకున్నాడు వీరయ్య.

చురుక్కుమని చూసింది రాజమ్మ.

'నా చెల్లెలి మీద ఒట్టేసి చెప్పు!' పట్టు జారితే అదుపు తప్పుతుందని ఒడుపు తెలిసిన రౌతులా నారాయణ.

'ఆ! చెపుతరు?' మెల్లగా అంటూ, రుమాలు దులిపి భుజాన వేసుకుని గబగబా బయటికెళ్ళిపోయాడు వీరయ్య.

'అన్న ఏమడుగుతున్నడు....'అంటున్న రాజమ్మ మాటలు వినిపించనట్లే.

'ఇదంతా తాగుడు పెట్టిన చిచ్చు చెల్లెమ్మా. మద్దెం మళ్లీ షురువయ్యిందన్న సంగతి పగ్గం దెంపుకున్న దున్నపోతులాగయ్యింది జనాలకు. ఇన్ని దినాలు అందరి పాణాలు సల్లగుండె. మళ్ళ చెడ్డ దినాలు మొదలైనయి.' గతాన్ని వర్తమానంతో పోల్చుకుంటూ స్వగతాన్నే ప్రకాశంగా అన్నాడు నారాయణ.

'తాగితే తాగిండేమో అన్నా! ఆ లం... ముంద చెయ్యెందుకు పట్టుకోను వొయిండు?' బాధ, కసి, భర్తమీది జాలిని అధిగమించాయి రాజమ్మ కంఠంలో.

'అది వాని తప్పు గాదమ్మా. తాగినోనికి తల్లి గూడ కనిపియ్యదంటరు. ఈరయ్య మనసు బంగారం తల్లీ! నీకు దెలువదా?' మెత్తని సాంత్వనం—రాజమ్మ తాపానికి సమీరమయ్యింది.

ఆ మాత్రానికే పగిలిన తాటి ముంజలయ్యాయి రాజమ్మ కళ్ళు.

అదే అదనుగా శృతి తప్పుతున్న సంసార వీణను సవరించే ప్రయత్నం మొదలుపెట్టాడు నారాయణ.

'వానికి నీమీదెంత ప్రేమున్నదో నేనె జెప్పాలెనా తల్లీ! రోగమొచ్చి నీవు మంచానవడ్డనాడు నీ యయ్య జూడకపాయె, అమ్మ జూడకపాయె. పసి బిడ్డకు సేవజేసినట్లు నీకు సేవ జెయ్యలేదా? నిన్న రాతిరినుంచి నువ్వు తినలేదంటాని వాడు బయట చాయ్‌గూడ తాగలేదు. గిదంత ఎందుకు జేస్తడమ్మా? ఇంకొగడింకొగడైతే అది తింటే నాకేమి; తినకుంటే నాకేమి అంటాని బయట బయట ముడ్డవలగ మేసుకుంట మజా ఉడాయిస్తడు.'

రాజమ్మ దుఃఖం కుండ బద్దలైంది; భర్త ప్రేమను గుర్తుచేసుకుని వెక్కి వెక్కి యేడ్చింది; ఆపే ప్రయత్నం చేయలేదు. నారాయణ.

'అయనంత మంచోడంటానేగద గీబాద.. నా మొగడెంత.. మంచోడంటాని...న లుగురికి జెప్పు కునేదాన్ని. గిప్పుడు పది మందిల.. నేను చిన్నత నంగాలేదా?' ఆగని వెక్కిళ్ళ మధ్య బాధతో విల విల్లాడింది రాజమ్మ.

'పది మంది గురించి ఆలోచించుకోని మనసు పాడుజేసుకోకు చెల్లెమ్మా. ఈ పది మందీ మంచోడు ఎప్పుడు తప్పుల దొరుకుతడా' అంటాని జూస్తుంటరు. వాళ్ళు నగినంత మాత్రాన మనం నలిగిపోతే మరింత బాధ పెడ్తరు. మన మంచితనంమీద మనకి నమ్మక ముంటే చాలు.'

'పది మంది కొరకు నీ ప్రాణం గాదనుకుం టావా? ఏలు (వేలు)కు కురుపైందంటాని ఏలు నరుక్కుంటావా? ఎంత మంచోనికైనా ఎప్పుడో ఒగప్పుడు చెడ్డ గడియలొస్తయి. అది అర్థం చేసు కుని నీవే గుండెల్ల పెట్టుకొని కాపాడుకోకపోతే వానిగతేమైతదో ఆలోచించు'. ప్రతి స్పందన కోసం రాజమ్మను చూశాడు.

మూసుకున్న కను రెప్పల్ని తోసుకుంటూ ప్రవహిస్తోంది కన్నీరు. కరిగిపోతున్న మంచు మాటున మహోజ్వల లింగమూర్తిలా కనిపిస్తున్న భర్త నూహించుకోసాగింది రాజమ్మ.

తానొచ్చిన పని సఫలమైందన్న తృప్తి నారా యణ కళ్ళనిండా.

'పిచ్చోడు! ఎక్కడ వొయ్యిందో? ఏమో! నెంకి (వెతికి) తీసుకొనొస్త. నీవు జెల్దీ బువ్వొండి పెట్టమ్మా?' అంటూ లేచాడు నారాయణ.

'బేగి (త్వరగా) దీసుకరా అన్నా! నిన్న దిన మంత నాగలి గొట్టొచ్చిండు. ఛెనం ఆలసమై తేనే.. కిందమీద పడ్తడు. పొద్దేలైపోయింది... పాపిష్టి ముండను...' ఆ తర్వాత దుఃఖంతో కలు గజేసుకునే ధైర్యం చాలలేదు మాటలకు.

సంతోషంగా ముందుకు కదిలాడు నారా యణ. గుండెలతో మాట్లాడి బాధల ములుకుల్ని సునాయసంసాగా తీసే నేర్పరి నారాయణ.

★ ★ ★

'బావా! బువ్వదినకపోతె మానె. ఉడుకుడుకు రొట్టె చేసిన. మామిడికాయ కారమేసుకొని సగం రొట్టె దిను.' ఆవిర్లు గక్కే రొట్టెమీద ఆవకాయ



"ఏంటండీ! ఆఖరికి జైల్ స్కామ్ కూడా వచ్చేసింది?"
"అవును మరి. మా లీడర్‌గారు గత ఆరు నెలలుగా జైల్లోనే ఉన్నారుగా... రాకుండా ఉంటుందా?"
పి.సురేష్‌కుమార్, హైదరాబాద్

వేసుకొచ్చి నారాయణకు అందించబోయింది పక్కింటి చెంద్రమ్మ.

'చెంద్రమ్మా! నేను నీకు ఏమన్యాయం జేసి నమ్మా! ఎందుకు నన్నిట్ల బాధపెడ్తవు' సుతిమె త్తని నారాయణ మాటల్లో ఏమూలో కరుకుదనం.

'బావా! ఎన్ని దినాలిట్ల ఉపాసముంటవ్? ఎని మిది నెలలాయె. ఈ ఒక్కపూట తిండితోని దినా నికి దినం లోనికైతున్నవ్. ఆ దిక్కుమాలిన...'

చంద్రమ్మా! నా లచ్చిమినేమనకు.' చెంద్రమ్మ మాటల్ని కఠినంగా అడ్డుకున్నాడు.

'నేనుండంగ అది దిక్కుమాలిందెట్లైతది? నా లచ్చిమి మచ్చలేని సందమామ. దానికి రోష మెంతున్నదో అంతకంటే ఎక్కువ ప్రేమున్నది నా మీద. ఈ రోజు కాకపోతే రేపన్నా అది నిజం దెలుసుకోకపోదు. ఆ రోజుకోసరమే జూస్తున్న. అప్పటిదాకా బతికుండాలగద! అందుకే ఏదో ఒక పూట దింటున్నా.' కంఠంలోని మాటల్ని బాధ నొక్కేంసింది.

'అట్ల ఎన్ని దినాలు?' తన ప్రయత్నమిక సాగ దని, మాటలతో నారాయణ మనసును సాంత్వన పరచే మార్గానికి మళ్ళింది చెంద్రమ్మ.

'ఎన్ని దినాలైనా బాదలేదమ్మా తన తప్పు తాను తెలుసుకోవాలె. నేను నిప్పునవే నిజం. ఆమె గుండెని తాకాలె. అప్పటిదాగా ఈ బతుకిం తేనమ్మా.'నిశ్చయంగా— నారాయణ.

'నీవిట్లనుకుంటున్నావుగాని, ఆమె నీలాగ ఆలోచిస్తున్నదా?' లక్ష్మిమీద అపనమ్మకం— చెంద్రమ్మ.

'ఆలోచించకుండా ఎట్లుంటదమ్మ, రాతిమని షిని, నేనే కరిగి నీరైపోతున్న. అది యెన్నపూస. అభిమానంతో అలిగి ఎల్లిపోయిందిగాని, దాని మనసు, సర్వం ఇంట్ల చిలుకొయ్యకు తగిలేసి పొయ్యింది.

అందుకే ఇంట్ల అడుగుపెట్టాలంటె బయమై తది; పక్కమీద పండుకోవాలంటె బాధైతది; తినా లంటె కష్టమైతది; ఎక్కడన్నా నిలవడలాన్నా, బరువైతది'. భార్య స్మృతులు గుండె నిండా ముసురుకుంటుంటే పిచ్చివాడయ్యాడు.

'నీ పిచ్చిగాని బావా! ఆయాల్లనే 'నాకు చెంద్రమ్మ చెల్లెలితోని సమానమే ఎడ్డి మొకం దానా! కావాలంటే అనుమాండ్ల గుడిలకు వొయ్యి బాసజేస్త. అంటాని రెక్కవటుకపొయ్యి గుడిల గులేస్తె అయ్యే పోతుండె. అన్ని దెలిసినోడవు; అందరికి జెప్తవు; గీయింత దెలువక పాయెనా నీకు.' ఆజంట ఎడబాటుకు తానే అకారణ కారణ మైన చెంద్రమ్మ—అడ కత్తెరలో పోకచెక్క.

చెంద్రమ్మ అమాయకత్వంపై ఓ జాలి నవ్వు విసిరాడు నారాయణ. 'నాకు దెలువది చెంద్రమ్మా. నిజం దెలిసి నిలదీసేటోళ్ళకు సమాధానం జెప్పొచ్చు. ఏమి దెలువనోళ్ళకు నచ్చజెప్పొచ్చు. తెలీసీ తెలువక అనుమానం తోని కుమిలిపొయ్యేటోటళ్ళను సముజాయిం చుడు శాన కష్టం.

'అనుమానం బేషరం అలమటువంటిది; విత్త నం లేకుండనే మొలుస్తది; తదిదగులుకున్నా (ఆలం) పైలాయిస్తది. దాన్ని ఒక్క కాలమే అరిక ట్టగలుగుతది.

'ఒక్కసారి ఆకాసంల జూడు. నింద మొగులో (మబ్బు) ఉన్నది. అంతమాత్రాన సందమామ గనవకుండవోతదా? వానకాలం యీయింతవోం గనే మబ్బులు మాయమైతయి. నిర్మలమైన ఆకా శం నిండ యెన్నెలను నింపుకుంట సందమామ వొచ్చేస్తది.' నారాయణ కన్నుల్లో చిప్పిల్లిన నీళ్ళలో ఏదో తళుకు.

ఎందరి సమస్యలకో జడ్జి మెంటునిచ్చే నారా యణ. తన జీవితం కోర్టులో కాలం జడ్జిమెంట్‌ను ఎదురుచూస్తూ ముద్దాయిగా నిలిచిపోయాడు.

నారాయణలోని దేవుడికి కళ్ళతోనే ప్రణమి ల్లింది చెంద్రమ్మ.

"ఏమిటండీ! అసలీ మధ్యన కనబడడమే మానేశారు?" అడిగాడు డాక్టర్.
"ఈ మధ్య ఒంట్లో బాగానే ఉంటోంది అందుకని..." చెప్పాడు మురళి.
పి.సురేష్‌కుమార్, హైదరాబాద్

